శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## అదాని కృష్ణపట్నం పోర్టులో సందర్శకుల కోలాహలం



**ముత్తుకూరు, నవంబర్18, ప్రభాతవార్త:** అదాని కృష్ణపట్నం పోర్టులో ఐ.ఎన్.ఎస్ సుకన్య యుద్ధనౌక రావడంతో అటు పోర్టు యాజమాన్యం ఈయుద్ధ నౌకను సందర్శించేందుకు ప్రజలకు అనుమతులు ఇవ్వడంతో శుక్రవారం యుద్ధనౌకను చూడడానికి స్తానిక ప్రజలతోపాటు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు తండోప తండాలుగా రావడం జరిగింది. పోలీసు అధికారులతోపాటు పోర్టు యాజమాన్యం ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

## 3 లక్షల రూపాయల మద్యం బాటిళ్లు, సారాయి ధ్వంసం



**కావలి రూరల్, నవంబరు 18 ప్రభాతవార్త** కావలి రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని కేసులలో పట్టుబడ్డ మూడు లక్షల రూపాయల విలువ చేసే మద్యం బాటిళ్లు, సారాయిని కావలి రూరల్ మండలం గౌరవరం దాబాల ఎదురుగా పార్కు ప్రదేశంలో గురువారం ప్రొక్లెయిన్‌తో ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా కావలి డిఎస్పీ యం.వెంకట రమణ మీడియాతో మాట్లాడారు. కావలి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆరు కేసులలోని 180 యంయల్ గల 533 మద్యం బాటిళ్లు, బిట్రగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆరు కేసులలోని మొత్తం 488 మద్యం బాటిళ్లు( 180 యంయల్ గలవి 94, 90 యంయల్ కలవి 369), దగదర్తి పోలీస్ స్టేషన్‌లో 3 కేసులలో 180 యంయల్ కలవి 78 మద్యం బాటిళ్లు, అల్లూరు పోలీస్ స్టేషన్‌లో ఆరు కేసుల్లోని 180 యంయల్ కలవి 841 మద్యం బాటిళ్ళను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. ఇవి గాక బిట్రగుంట పోలీస్ స్టేషన్‌లో 23 కేసులలో మొత్తం 566 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని వున్నారన్నారు. వీటి విలువ సుమారు 3 లక్షల రూపాయలు వుంటుందన్నారు. జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి, నెల్లూరు జిల్లా కోర్టు వారి ఉత్తర్వుల మేరకు వివిధ కేసుల్లో వివిధ రకాల బ్రాండ్స్ గల మద్యం బాటిల్స్ మొత్తం 21 కేసుల్లోనే 1546 క్వార్టర్ బాటిళ్లు(180 యంయల్), 90 యంయల్‌వి 369 బాటిళ్లు, 23 కేసుల్లో 566 లీటర్ల సారాయిని ధ్వంసం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ యం.రాజేష్, కావలి రూరల్ ఎస్ఐలు జి.వీరేంద్రబాబు, యం.వెంకట్రావు, దగదర్తి ఎస్ఐ సుమన్, బిట్రగుంట ఎస్ఐ బలరామయ్య, అల్లూరు ఎస్ఐ శ్రీనివాసులురెడ్డి, కావలి రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కంట్రోల్ రూమ్‌తో మెరుగైన సేవలు



**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 18, ప్రభాతవార్త:** నగరపాలక సంస్థ ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటుతో నగరవ్యాప్తంగా మెరుగైన పారిశుధ్య సేవలు అందించడం సాధ్యమవుతుందని కమిషనర్ డి.హరిత వెల్లడించారు. కార్యాలయంలో జరుగుతున్న నిర్మాణ పనులను అధికారులతో కలిసి కమిషనర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ వివిధ విభాగాల నిర్మాణ స్థాయి అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మిస్తున్న కంట్రోల్ కేంద్రంలో నగరవ్యాప్తంగా జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణ, నగరపాలక సంస్థ అన్ని విభాగాల సమావేశాలు, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షలు, విపత్తు నిర్వహణ కేంద్రం, స్పందన పరిష్కార వేదిక, నగరపాలక సంస్థ సమాచారం విభాగం వంటి వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నామని తెలిపారు. నాణ్యమైన ప్రమాణాలతో నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో కమిషనర్ వెంట ఇంజనీరింగ్ విభాగం అధికారులు సంపత్‌కుమార్, సంజయ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయ నూతన భవనాలు ప్రారంభించిన కలెక్టర్



**బుచ్చి(కొడవలూరు) నవంబర్18 ప్రభాతవార్త :** గ్రామస్థాయిలో ప్రజలందరికి పభుత్వ చేరవేయటకు గ్రామ సచివాలయ వ్యవస్థ ఎంతగానో తోర్పడుతుందని జిల్లా కలెక్టర్ కె.ఎన్. చక్రధర్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం కొడవలూరు మండలంలోని నార్తురాజుపాలెం నందు సచివాలయం - 1 మరియు యల్లాయపాలెం గ్రామాల్లో ఒక్కొక్కటి 40లక్షల రూపాయల వ్యయంతో నిర్మంచిన గ్రామ సచివాలయ నుతన భవనాలను రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్‌రావు , కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిలతో కలసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. కలెక్టర్, రాజ్యసభ సభ్యులు, కోవూరు శాసనసభ్యులు సచివాలయ ప్రాంగణాల్లో మొక్కలు నాటారు. అనంతరం నార్తురాజుపాలెంలో 16 స్వయం సహాయక సంఘాల మహిళలకు 2కోట్ల రూపాయల బ్యాంకు లింకేజ్ ఋణాల మెగా చెక్కును అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ మహత్మగాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సచివాలయాల వ్యవస్థతో సాధ్యమవుతుందన్నారు. డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, ఆప్కాబ్ చైర్మన్ కొండూరు అనీల్ బాబు, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబురెడ్డి, కావలి ఆర్డీఓ శీనానాయక్, డీపిఓ ధనలక్ష్మీ, విజయడైరీ చైర్మన్ రంగారెడ్డి, ఎపిపి గాలిజ్యోతి, జడ్పీటీసి సరోజనమ్మ, తహసీల్దారు రమాదేవి ,ఎంపిడివో సుబ్రహ్మణ్యం, ఎంఇఓ వసంతకుమారి, ఎఇలు తాతారావు, రమేష్, సురేష్‌కుమార్, పార్థసారథి, మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, సర్పంచ్‌లు బి. సుప్రియా, కె. కృష్ణమ్మ పాల్గోన్నారు.

## 20న జగనన్న క్రీడలు ప్రైజ్‌మనికి క్రీడా ఎంపికలు



**కావలి రూరల్, నవంబరు 18 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌లో క్రీడల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరపనున్న జగనన్న క్రీడలు ప్రైజ్‌మనికి సంబంధించి క్రీడా ఎంపికలు ఈ నెల 20వ తేది కావలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్ నందు జరుగుతాయని కావలి ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు తెలిపారు. ఆసక్తి కలిగిన 17 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు వయసుకు సంబంధించిన ధృవీకరణ పత్రాలు తీసుకొని 20వ తేది ఉదయం 9 గంటలకు పాఠశాల గ్రౌండ్‌లో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమానికి కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. వాలీబాల్, కబడీకి 17 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు, క్రికెట్‌కు 17 సంవత్సరాలు యువకులకు మాత్రమే సెలక్షన్ జరుగుతుందని తెలిపారు. షటిల్, బ్యాడ్మింటన్‌కు ఎంపికలు నేరుగా జిల్లా నందు జరుగుతాయని తెలిపారు. దీనికి సంబంధించిన తేదీలు తర్వాత తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ఇంకా ఏమైన వివరాలకు కావలి నియోజకవర్గ జగనన్న క్రీడా ఇన్‌చార్జ్ సెక్రటరీ పి.చిరంజీవి సెల్ 9490247854ను సంప్రదించాలని కోరారు.

## విజయమూరులో విజిలెన్స్ దాడులు



**వింజమూరు, నవంబర్18, ప్రభాతవార్త:** వింజమూరులో శుక్రవారం విజిలెన్స్ అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు . పలు వాహనాలను తనిఖీ చేసి 75వేల రూపాయలు అపరాధ రుసుమును విధించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణాదారులు, వాహనదారులు సంబంధిత ధృవపత్రాలను ఉంచుకోవాలన్నారు. తనిఖీ సమయంలో సరైన ధృవపత్రాలను చూపాలన్నారు . ఈకార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు




**సైదాపురం, నవంబరు 18, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిదని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్థన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన సైదాపురంలో వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి, తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి, నెల్లూరు జిల్లా జెడ్పి చైర్మన్ ఆనం అరుణమ్మలతో కలిసి శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ. 1.6 కోట్లతో మండల ప్రజా పరిషత్ కార్యాలయ భవన సదుపాయ నిర్మాణానికి భూమి పూజ, రూ. 45 కోట్లతో సీఆర్ఐఎఫ్ నిధులతో సైదాపురం - దేగపూడి రోడ్డు ఆధునీకరణ, రూ.1.7 లక్షలతో వ్యవసాయ మార్కెట్ కమిటీ గోడౌన్, రూ.15 లక్షలతో గొర్రెలు, మేకల రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహకార కేంద్ర భవనం, రూ. 3.47 కోట్లతో ఎఐఐబి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డితో కలిసి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి ఏర్పాటు చేసిన సభలో కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా కూడా ఎవరూ చేయలేని, ఊహించని విధంగా సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి సమర్థవంతంగా, సంపూర్ణంగా సంతృప్తికర స్థాయిలో అందిస్తున్న ఏకైక మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని తెలిపారు. సైదాపురం కేంద్రంలో సుమారు రూ.55 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం సాధారణ విషయం కాదని, ఈ ఒక్క ఆనం రామనారాయణరెడ్డికే సాధ్యమని తెలిపారు. తాత్కాలికం కాకుండా శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టడమే లక్ష్యంగా ఆనం రామనారాయణరెడ్డి పని చేస్తున్నారన్నారు. ఆనం చొరవతో వెంకటగిరి నియోజకవర్గం మొత్తాన్ని నుడా పరిధిలో చేర్చడం వలన అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు, ఇంటి స్థలాలు మంజూరు అవనున్నట్లు తెలిపారు. జిల్లా జెడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ ప్రజలకు సంబంధించి ఏ అభివృద్ధి కార్యక్రమానికైనా జిల్లా పరిషత్ ముందుంటుందన్నారు. సైదాపురం జెడ్పీటీసీ కోరిక మేరకు మండలంలో 10 బోర్లకు సంబంధించి రూ.10 లక్షలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. తిరుపతి ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ వెంకటగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధిపథంలో పయనిస్తుందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ వెంకటగిరి నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు 2.77 లక్షల మందికి రూ.675.62 కోట్లు సంక్షేమ పథకాల ద్వారా అందజేసినట్లు తెలిపారు. ప్రజా సంక్షేమం అభివృద్ధే లక్ష్యంగా తామంతా పని చేస్తున్నట్లు ఆయన అన్నారు. రాపూరు ఏఎంసీ చైర్మన్ నోటి రమణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు చిత్తలూరు పోలయ్య, మండల పార్టీ అధ్యక్షులు చెమిర్తి జనార్థన్‌రాజు, ఎంపీపీ పలుగోటి పెంచలమ్మ, సర్పంచు వెందోటి శారదమ్మ, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీలు త్వరితగతిన సిద్ధం చేయండి



**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 18, ప్రభాతవార్త:** నవరత్నాలు పథకంలో రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ గృహాలు అందించే కార్యక్రమంలో భాగంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీల్లో అన్ని మౌలిక వసతులను కల్పించి లబ్దిదారులకు త్వరితగతిన కేటాయించాలని అధికారులను కమిషనర్ డి.హరిత ఆదేశించారు. జగనన్న కాలనీల ప్రగతిపై అధికారులు, సచివాలయ ఆమెనిటీస్ కార్యదర్శులతో సమీక్షా సమావేశాన్ని కౌన్సిల్ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో గృహాల నిర్మాణాలకై లబ్దిదారులకు ప్రోత్సాహం కలిగించే దిశగా కొన్ని కాలనీల్లో అందమైన మోడల్ గృహాలను నిర్మించి ప్రదర్శనకు ఉంచాలని సూచించారు. అర్హులైన లబ్దిదారులతో బ్యాంకు ఖాతాలు తెరిపించి, గృహ రుణాలను వేగవంతంగా మంజూరు చేయించాలని ఆదేశించారు. జగనన్న కాలనీల్లో ప్రస్తుతం బేస్‌మెంట్ పూర్తయిన గృహాలు, స్లాబ్ పూర్తి చేసుకున్న గృహాల వివరాలను రూరల్, నగర నియోజకవర్గాల వారీగా అడిగి తెలుసుకున్న కమిషనర్ మౌలిక వసతులను కూడా త్వరగా ఏర్పాటు చేసేలా పర్యవేక్షించాలని సూచించారు. నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయడంతో పాటు పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యత, పారదర్శకత పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. గృహాలు మంజూరైన లబ్దిదారులు కొంతమంది ప్రస్తుతానికి నగర పరిధిలో అందుబాటులో లేరని, వారిని సంప్రదించేదుకు కృషి చేయాలని సూచించారు. ఇతర ప్రాంతాల్లో తాత్కాలికంగా స్థిరపడిన గృహాల లబ్దిదారులకు సమాచారం అందించి రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించాలని సూచించారు. జగనన్న కాలనీలు, టిడ్కో గృహ సముదాయాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి డిసెంబరు 21వ తేది నాటికి లబ్దిదారులకు అందుబాటులోకి తేవాలని అధికారులను కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజు, నగరపాలక సంస్థ డిఫ్యూటీ కమిషనర్ చెన్నుడు, ఎస్ఈ సంపత్‌కుమార్, సెక్రటరీ హేమావతి, హౌసింగ్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# లైంగికదాడికి నిరసనగా చేపట్టిన పాఠశాలల బంద్ విజయవంతం




**నెల్లూరు, నవంబరు18 ప్రభాతవార్త-విద్య** ఓవెల్-14 పాఠశాలలో నాల్గవ తరగతి చదువుతున్న విద్యార్థిపై జరిగిన లైంగికదాడికి నిరసనగా విద్యార్థిసంఘాల ఐక్యకార్యాచరణ కమిటి ఆధ్వర యంలో శుక్రవారం నెల్లూరు నగర, రూరల్ ప్రాంతాల్లో నిర్వహించిన పాఠశాలల బంద్ విజయవంతం అయింది. రెండునియోజకవర్గాల్లోని దాదాపు 400 పైచిలుకు పాఠశాలలను ఆయా విద్యాసంస్థల యాజమాన్యం స్వచ్ఛందంగా మూసివేశాయి. బంద్ సందర్భంగా ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థి సంఘ నాయకులు నగరంలోని స్థానిక విఆర్‌సి సెంటర్ వద్ద ర్యాలీని నిర్వహించారు. అక్కడనుండి కలెక్టరేట్ వరకు చేరుకుని ధర్నాందోళనలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.ఆదిత్యసాయి, నవ్యాంధ్రవిద్యార్థి జెఏసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.లీలా మోహన్‌లు మాట్లాడుతు ఓవెల్ స్కూల్‌లో జరిగిన మైనర్‌బాలికపై అదే పాఠశాల పిఆర్‌ఓ లైంగికదాడికి పాల్పడటం సిగ్గుచేటన్నారు. విద్యార్థిని తల్లిదండ్రులు పాఠశాలలోని ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్‌కు అనేకమార్లు ఫిర్యాధుచేసినా ఫలితం లేదన్నారు. వారు ముందే స్పందించి ఉంటే ఇంత అనర్థం జరిగి ఉండేది కాదన్నారు. ఘటన జరిగిన తరువాత కేవలం నిందితుడిని మాత్రమే అరెస్టు చేసి రిమాండ్‌కు పంపిచారని ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌లను పేర్లు ఎఫ్ఐఆర్‌లో ఉన్నా వారిని ఎందుకు అరెస్టు చేయలేదని పశ్నించారు. వెంటనే వారినికూడా అరెస్టు చేసి రిమాండ్‌కు పంపిచాలని డిమాండ్‌చేశారు. అలాగే ఓవెల్ విద్యాసంస్థల అధినేత ఆర్.వేణు పేరు కూడా ఎఫ్ఐఆర్‌లో నమోదు చేయ్యాలన్నారు. టిఎన్ఎస్ఎఫ్ నగర అధ్యక్షులు షేక్.ఆశిక్, ఎపిఎస్‌యూ ప్రధాన కార్యదర్శి చైతన్యలు మాట్లాడుతు బాధిత మైనర్ బాలికకు త్వరితగతిన న్యాయం జరిగేందుకు ఫాస్ట్రాక్ కోర్టు ఏర్పాటుచేయ్యాలన్నారు. విద్యార్థినికి, ప్రభుత్వం నుండి రావాల్సిన సహాయాన్ని త్వరితగతిన అందేలా చేయ్యాలని కోరారు.

బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ ఉద్యమం ఆగదని స్పష్టంచేవారు. ఈ మేరకు జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయకార్యదర్శి మస్తాన్, బీసీఎస్ఎఫ్ నాయకులు ఉల్లిపాయల మురళీకృష్ణయాదవ్, నాయకులు అర్జున్‌బాలకృష్ణ, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి పనులు పరిశీలించిన ప్రిన్సిఫల్ సెక్రెటరీ



**సీతారామపురం నవంబర్ 18 ప్రభాతవార్త** బెంగుళూరు, కడప, విజయవాడలను కలుపుతు చేపడుతున్న జాతీయ రహదారి నిర్మాణ పనులలో భాగంగా ఉదయగిరి అటవీ రేంజిలోని సీతారామపురం అటవీసెక్షన్ పరిధిలో రహదారి నిర్మాణం కోసం అవసరం అవుతున్న అటవీభూమిని శుక్రవారం రవాణా, రహదారుల ఫ్రిన్సిఫల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ తనీఖి చేశారు. తనీఖి సమయంలో అటవీ ప్రాంతంలో ఉన్న చెట్లు మరియు అడవిలో ఉంటున్న వన్యప్రాణుల గురించి ఆరా తీశారు. అదే విధంగా అటవీ ప్రాంతంలో పెద్ద ఎత్తున ఉన్న ఎర్రచందనం యొక్క విశిష్టతను అటవీశాఖాధికారి ఆర్ చంద్రశేకర్‌ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రకాశం జిల్లాలోని పలు మండలాల తహసిల్దారులతో రోడ్డు విస్తరణ పనుల గురించి సమావేశం నిర్వహించనున న్నట్లు అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్అండ్‌బి ఎస్ఇ మాదవి సుకన్య, ఇఇ రామకృష్ణాప్రసాద్, ఉదయగిరి అటవీరేంజి అధికారి ఉమామహేశ్వర్‌రెడ్డి, డిఇ చక్రధర్‌రావు, ఏఇ నరేష్, సీతారామపురం ,దుత్తలూరు అటవీ సెక్షన్ అదికారులు వెంకటయ్య, శ్రీనివాసులు, పాల్గోన్నారు.

# ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న మైనింగ్ యాజమాన్యం



**సైదాపురం, నవంబరు 18, ప్రభాతవార్త:** సైదాపురం - డేగపూడి రహదారిపై నిబంధనలకు విరుద్ధంగా మైనింగ్ యాజమాన్యాలు రెచ్చిపోతూ వారికి నచ్చినట్లు 30 నుంచి 60 టన్నుల వరకు బరువు గల భారీ ట్రక్కులను ఎటువంటి అనుమతులు లేకుండా నడిపిస్తూ ఇష్టానుసారంగా మైనింగ్ యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయని వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆనం రామనారాయణంరెడ్డి ఆవేశం వ్యక్తం చేశారు. దీంతో ప్రయాణికులు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, వాహన చోదకులు భయబ్రాంతులకు గురవుతున్నారన్నారు. శుక్రవారం సైదాపురంలో నిర్వహించిన సభలో మాట్లాడుతూ డేగపూడి - సైదాపురం రోడ్డు మరమ్మతులు చేస్తున్నప్పటికీ మైనింగ్ వలన రోడ్ల పరిస్థితి దారుణంగా తయారవుతుందని తెలిపారు. ఈ రహదారిపై ఏ ఒక్కరు కూడా ధైర్యంగా ప్రయాణించలేని పరిస్థితి నెలకొందన్నారు.

ఈ విషయమై ఎన్నిసార్లు మైనింగ్, పోలీసు అధికారులు, బ్రేక్ ఇన్స్‌పెక్టర్లను మందలించినా ప్రయోజనం లేదన్నారు. ఈ రహదారిపై ఎక్కడెక్కడ నుంచో ఇసుక, గ్రావెల్ లు, మైనింగ్ మినరల్స్, మెటల్ క్వారీలకు సంబంధించి అన్ని లారీలు ఈ పొదలకూరు సైదాపురం రోడ్లమీద ఉంటాయని, ఈ ప్రాంతం దాటితే ఎక్కడికి వెళతాయో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. అయితే వీటిలో అధికారికంగా పర్మిట్లు ఇచ్చినవి 25 శాతం అయితే 75 శాతం పర్మిట్లు లేకుండా, లైసెన్సులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మైనింగ్ రవాణా జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా చాలావరకు ఫేక్ సర్టిఫికేట్లతో మైనింగ్ యదేచ్ఛగా సాగుతుందన్నారు. ఉదాహరణకు ఒక వ్యక్తికి 12 ఎకరాలు ప్రభుత్వం మైనింగ్ ఇస్తే అతను ఇవాళ 35 ఎకరాల ప్రభుత్వ అటవీ భూములలో అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్నాడని, ఇటువంటి అక్రమ మైనింగ్‌లు మండలంలో సుమారు 70 నుంచి 80 వరకు ఉన్నాయని తెలిపారు. ఒకవేళ పోలీసులు, అధికారులు లారీలను ఆపితే వారిపై కూడా దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేశం వ్యక్తం చేశారు. ఈ విషయమై మంత్రి జోక్యం చేసుకుని అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చేలా ఒక నిర్ణయం తీసుకోవాలని సభలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని ఆయన కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్ విజేత బ్రాహ్మణక్రాక



**జలదంకి, నవంబర్18, ప్రభాతవార్త:** జనవిజ్ఞానవేదిక ఆద్వర్యంలో జలదంకి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో నిర్వహించిన చెకుముకి ప్రతిభాపరిశీలన పరీక్షలో విజేతగా బ్రాహ్మణక్రాక విద్యార్థులు నిలిచారు. విద్యార్ధులలో శాస్త్రీయదృక్పదం అలవరచాలన్న ఉద్దేశ్యంతో గత 34ఏళ్ళగా జె.వి.వి ఈపరీక్షలు నిర్వహిస్తుంది. ఈక్రమంలో శుక్రవారం చేపట్టిన టెస్ట్‌లో మండలంలోని అన్ని ఉన్నతపాఠశాలల విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు. తొలుత ప్రశ్నాపత్రాన్ని స్తానిక జట్.పి పాఠశాల ప్రదానోపాధ్యాయుడు కొండారెడ్డి విదుదల చేశాడు. ఈసందర్బంగా ఆయన విద్యార్ధులకు పలుసూచనలు సలహాలు ఇచ్చారు. విద్యార్ధులు పరిశీలనా స్వభావాన్ని అలవరచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి వక్కరు ప్రశ్నించే అలవాడు చేసుకోవాలని అన్నారు. సైన్స్ అభివృద్ది చెందడం వల్లనే సమాజం పురోగతి సాధిస్తుందని తెలిపారు. మూడనమ్మకాలను వ్యతిరేకించాలని అన్నారు. ద్వితీయ స్తానాన్ని జలదంకి పాఠశాల విద్యార్ధులు దక్కించుకున్నారు. అనంతరం బహుమతి ప్రధానం చేశారు. పాల్గొన్నా స్టూడెంట్స్ అందరికి సర్టిఫికేట్లు అందజేశారు. కార్యక్రమంలో జె.వి.ఇ జిల్లానాయకులు కృష్ణారెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులుచినరాములు, రమేష్, యు.టి.ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి రామారావు, అయాపాఠశాలల సైన్స్ ఉపాద్యాయులు, విద్యార్ధులు వారి తల్లి, దండ్రులు పాల్గొన్నారు.

## 21,22 తేదీలలో భారీ వర్షాలు

**బిట్రగుంట, నవంబర్18, ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ప్రభావంవల్ల ఈనెల 21,22 తేదీలలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖనుంచి శుక్రవారం తమకు సమాచారం అందిందని మండల తహసిల్దార్ అక్ష్మీనారాయణ తెలిపారు. ఆతేదీల్లో తీరప్రాంతాల్లో తీరం వెంబడి 45నుండి, 55 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచి సముద్రం అల్లకల్లోలంగా వుంటుందని కావున మత్యకారులు చేపల వేటకు వెళ్ళొద్దని ఆయన హెచ్చరించారు. భారీ వర్షాల నేప
ద్యంలో వచ్చే విపత్తును ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అదికారులు అప్రమత్తంగా వుండాలని ఆయన సూచించారు.

## కలిగిరి మండలంలో ప్రత్యేక మొబైల్ ఆదార్ డ్రైవ్

**కలిగిరి, నవంబర్18, ప్రభాతవార్త;** కలిగిరి మండలంలో ఈనెల 19నుండి ప్రత్యేక మొబైల్ ఆదార్ డ్రైవ్ కార్యక్రమం జరుగుతుందని యంపిడిఓ కళాదర్‌రావు ప్రకటనలో తెలిపారు. శుక్రవారం యంపిడిఓ విలేఖర్లతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు అందరికీ ఆదార్ అప్ డేట్ అనేకార్యక్రమం పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. నవంబర్ 19,23, 24,25తేదీలలో జరుగు ఆదార్ మొబైల్ డ్రైవ్ కార్యక్రమం జరుగుతుందన్నారు. మండలంలోని పోలంపాడు, కుమ్మరకొండూరు, క్రాకుటూరు, కలిగిరి, వెంకనపాలెం, పాపన ముసిలి పాలెం, గ్రామాలలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఆదార్ కార్డునందు చిరునామా మార్పులు, పోటోమార్పులు తదితర అంశాలపై జరుగు ఈమొబైల్ ఆదార్‌ని ప్రజలు సద్వినియోగ పరచుకోవాలని యంపిడిఓ తెలిపారు.

## వ్యాధులు ప్రభలకుండ చర్యలు

**వరికుంటపాడు, నవంబర్18, ప్రభాతవార్త:** ఒకవైపు వర్షం, మరోవైపు మంచుకురుస్తుండడంతో గ్రామంలో ఎలాంటి అంటువ్యాధులు ప్రభలకుండా చర్యలు చేపడుతు న్నట్టు మహమదాపురం గ్రామ సర్పంచ్ జయంపు నారాయణమ్మ అన్నారు. శుక్రవారం మహమదాపురం పంచాయతీలోని మహమదాపురం, గొల్లపల్లి గ్రామాలలో పారిశుధ్యపు నివారణ పనులు చేపట్టారు. గ్రామంలో నీరు నిల్వవున్నచోట్లల్లా బ్లీచింగ్ చల్లించడంతోపాటు మురుగు కాలువలను శుబ్రంచేయించారు. ఎలాంటి అంటు వ్యాధులు ప్రభలకుండ ప్రజలు వ్యక్తిగత పరిశుబ్రతతోపాటు పరిశరాల పరిశుభ్రత పాటించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో వై.సి.పి మాజీ మండల కన్వీనర్ గంగవరపు పుల్లయ్యానాయుడు, పంచాయతి కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మత్తుల పనులు ప్రారంభం



**కందుకూరు, నవంబర్18, ప్రభాతవార్త:** కందుకూరు-కోవూరు-పందలపాడు తారు రోడ్డు నిర్మాణ పనులు శుక్రవారం ప్రారంభమైయ్యాయి. 10కిలో మీటర్లమేర రోడ్డును బాగుచేసేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. చాలా రోజులుగా ఈ రోడ్డు మరమ్మత్తులకు నోచుకోలేదు. 10కిలో మీటర్లు వెల్లడానికి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇది గమనించిన శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి రిపేర్ల కొరకు ప్రభుత్వానికి అనుమతి కోసం ప్రతిపాదనలు పంపారు. ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు 1కోటి 58లక్షల రూపాయలు ప్రభుత్వం విడుదల చేసింది. ఇటీవల టెండర్లు నిర్వహించారు. శుక్రవారం కోవూరు సర్పంచ్ ఆవుల మాధవరావు ఈ రోడ్డు ప్రనులు ప్రారంభించారు. పట్టణంలోని సబ్‌స్టేషన్ నుంచి పందల పాడు వరకు ఈ రోడ్డు పనులు జరుగుతాయి. ఈ కార్యక్రమంలో సూరం వేణుగోపాల్ రెడ్డి, పలువురు వైసీపి
నాయకులు హాజరైయ్యారు.

## ఆక్స్‌ఫర్డ్ విద్యార్థుల ప్రతిభ



**కందుకూరు టౌన్, నవంబర్18, ప్రభాతవార్త:** ఆక్స్ ఫర్డ్ స్కూల్‌లో చదువుతున్న పలువురు ట్యాలెంట్ టెస్ట్‌లలో తమ ప్రతిభను చాటారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వ ర్యంలో బాలుర ఉన్నత పాఠశాలలో చెకుముకి ట్యాలెంట్ టెస్టులు నిర్వహించారు. ఇందులో ఆక్స్ ఫర్డ్ కళాశాలకు చెందిన పలువురు విద్యార్ధినీ విద్యార్థులు హాజరైయ్యారు. విష్ణుప్రియ, శృతి, షన్విత్ తదితరులు రాష్ట్ర స్థాయి పోటీ లకు అర్హత సాధించారు. పాఠశాల హెచ్ఎం అనురాధ, కన్వీనర్ చిత్తారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ పరీక్షల్లో తమ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటడం హర్షనీయమని ఛైర్మన్ ఉన్నం భాస్కర్‌రావు అన్నారు. తమ విద్యార్థులు జాతీయస్థాయిలో గెలుపొందాలని ఆకాక్షించారు. విద్యార్థులను బాలభాస్కర్, బి.నరేంద్ర, బి.వెంకటేశ్వర్లు, రామారావు, మల్లికార్జున, సునీత, ఉపాధ్యాయబృందం అభినందించడం జరిగింది.

## నిరుపేదలకు భోజనం ప్యాకెట్లు అందజేత



**కందుకూరు, నవంబర్18, ప్రభాతవార్త:** ముస్లింలు పవిత్రదినమైన శుక్రవారం రోజు ఇంటూరి రాజేష్ అభిమానులు నిరుపేదలకు ఆహారాన్ని అందించారు. రాజేష్ అనుచరులైన పలువురు ముస్లిం యువకులు వందలమంది పేదల ఆకలి తీర్చడానికి భోజన సదుపాయం కల్పించారు. వారందరికి భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో ఖాదర్‌బాషా ,కరిముల్లా, జియాఉద్దీన్, రసూల్, నిషాద్, బాషామొహిద్దిన్, అమాన్, ఖుధూస్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు



**కొండాపురం, నవంబర్18, ప్రభాతవార్త:** జాతీయ గ్రందాలయ వారోత్స వాలలో భాగంగా కొండాపురం గ్రందాలయ అధికారి జ్యోతి.కొండయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్‌రహీమ్ ఆద్వర్యంలో జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్ధులకు శుక్రవారం క్విజ్, వ్యాసరచన, వకృత్వ, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. మూడునుంచి పదవతరగతి విద్యార్ధులకు జూనియర్, సీనియర్ విభాగాలలో ఈపోటీలు నిర్వహించారు. షుమారు 100మంది పిల్లలు ఈపోటీలలో పాల్గొన్నారు. వివిధ అంశాలలో ప్రదమ, ద్వితీయ, తృతీయ స్తానాలలో నిలిచిన విద్యార్ధులకు ఆదివారం బహుమతులు అందజేయడం జరుగుతుందని కొండయ్య తెలిపాడు. ఈపోటీలకు ఉపాధ్యాయులు చంద్రశేఖరరెడ్డి, శ్రీలలిత, ప్రశాంతి, రమణయ్య, వాసు, పద్మనాభరావు, శ్రీదర్‌రెడ్డిలు ఈపోటీలకు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు . ఈకార్యక్రమంలో ఉపాద్యాయులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

## కోడిపందాల స్తావరాలపై దాడులు

**కొండాపురం, నవంబర్18, ప్రభాతవార్త:** కొండాపురం మండలం ప్రకాశం జిల్లా సరిహద్దుల్లో అతి రహస్యంగా కోడిపందాలు జరుగుతున్నాయి. ఈసమాచారంతెలుసుకున్న కొండాపురం ఎస్.ఐ ఎస్.కె ఖాజావలి తన సిబ్బందితో అక్కడకు చేరుకొని దాడులు చేసి వారిని పట్టుకున్నారు. వారివద్దనుంచి మూడు పుంజులు, 2500 నగదు స్వాదీనం చేసుకున్నారు. కేసు నమోదుచేసి కోర్టుకు హాజరుపరచనున్నట్టు ఆయన తెలిపారు.

## గ్రందాలయంలో వ్యాసచరన పోటీలు



**విడవలూరు నవంబర్ 18 ప్రభాతవార్త:** మండలకేంద్రమైన విడవలూరులోని గ్రంధాలయంలో శుక్రవారం 55 వ జాతీయ గ్రంధాలయ వారోత్స వాలలో భాగంగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గ్రంధాలయ ఉద్యమంలో భాగంగా పాఠశాల విద్యార్ధిని, విద్యార్ధులకు చిత్రలేఖనం, వ్యాసరచన వకృత్వ, క్విజ్ మరియు క్రీడల పోటీలును లైబ్రరియన్ ఏ .నిరూప ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా వివిధ రకాల పాఠశాలల నుండి విద్యార్ధిని విదా ్యర్ధులు ఈ పోటీలలో ఆసక్తిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎన్‌జివో శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బిట్రగుంట ప్రమీలమ్మను పరామర్శించిన దళితనేత



**బుచ్చి నవంబర్ 18ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని కౌన్సిలర్, వైసిపి నాయకురాలు బిట్రగుంట ప్రమీలమ్మను దళితనేత పత్రిబాబు పరామర్శించారు. ఇటీవల ప్రమీలమ్మ ఆలయంలో పడివడంతో ఆమె అస్వస్థతకు గురైయ్యారు. విషయం తెలుసుకున్న బాబు ఆమెను పరామర్శించి ఆమెకు ధైర్యం చెప్పారు.

## సాదాసీదాగా మండల సమావేశం




**మనుబోలు, నవంబరు 18 ప్రభాతవార్త:** మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు గుండాల వజ్రమ్మ అధ్యక్షతన మండల సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఎంపిడివో గండవరపు వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటగా హౌసింగ్ ఎఇ రవికుమార్ మాట్లాడుతూ జగనన్న కాలనీలో పనుల బిల్లులు ఆలస్యమైనందున నిర్మాణాలు ఆలస్యంగా జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం ఉపాధి హామీ ఎపివో రాజమ్మ మాట్లాడుతూ వ్యవసాయ పనులు ప్రారంభమైనందున ఉపాధి హామీ పనులు నిలిచిపోయాయని తెలిపారు. అలాగే పనిచేసే చోట నుండి మేస్త్రిలు ఫోటోలు అప్‌లోడ్ చేసే విధానం వల్ల కొంచెం ఇబ్బందిగా మారిందన్నారు. రాబోవు రోజుల్లో ఆయా గ్రామాలలో ప్రజాప్రతినిధులు కావాల్సి న పనులకు ప్రతిపాదన చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అనంతరం డాక్టర్ యం.వి.ఎస్.ఎస్.సుబ్బరాజు మాట్లాడుతూ విష్వజ్వరాలపైన అప్రమత్తంగా వుండాలన్నారు. వర్షాకాలంలో అంటు రోగాలు ప్రబలుతున్నాయని మడమనూరు గ్రామంలో ఈ మధ్య విషజ్వరాలు ప్రబలి వైద్యశాఖ ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఆర్టీసి ఉద్యోగి మల్లికార్జునరావు ఆర్టీసి బస్సు ల రాకపోకలపై ఫిర్యాదులు వుంటే చెప్పాలని కోరారు. వెంటనే పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి కల్పించుకొని బస్సులు సక్రమంగా ఆగడం లేదని ఫిర్యాదు చేశారు. హైవే పక్కన బస్టాప్‌లు గందరగోళంగా వున్నాయన్నారు. మొదటి సారిగా మండల మీట్‌కు వచ్చిన ఎస్ఐ ముత్యాలరావు కల్పించుకొని వైఎస్‌ఆర్ బొమ్మ వద్ద హైవేపై వున్న బస్టాప్‌ను ఆర్‌ఎస్‌ఇ హోటల్ వద్దకు మార్పించినట్లు చెప్పారు. వేగంగా వచ్చే వాహనాలు హైవేపైన ఆగివున్న బస్సు ను ఢీకొంటే ఘోర ప్రమాదాలు జరుగుతాయని అందుకని బస్టాప్‌ను మార్చినట్లు తెలిపారు. ప్రయాణికుల సౌకర్యం కాకుండా క్షేమం ముఖ్యమని ఎస్ఐ ముత్యాలరావు హితవు చెప్పారు. చాలా మంది హైవే దాటే సమయంలో సెల్‌ఫోన్లు మాట్లాడుతున్నారని మనకేమైనా జరిగితే కుటుంబ సభ్యుల పరిస్థితి ఏమిటని ఆయన సూచించారు. అనంతరం వైఎస్ఆర్ క్రాంతి పథకం ఎపియం వనజాక్షమ్మ మాట్లాడుతూ పొదుపు గ్రూపులో వున్న మహిళలకు జగనన్న కాలనీని నిర్మించుకుంటే ఒక్కొక్కరికి 30 వేలు రుణం ఇస్తామని తెలిపారు. వ్యవసాయాధికారి ఎస్.కె.జకీర్ మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రంలో యూరియా స్టాక్ వుందని తెలిపారు. గడపగడపకు ప్రభుత్వ కార్యక్రమంలో వ్యవసాయ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు సబ్సి డీ క్రింద విత్తనాలు అందజేసినట్లు తెలిపారు. హౌసింగ్ డిఇ, ఇన్‌చార్జ్ ఎఇ అయిన సూర్యచంద్రశేఖర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ కార్తీక్‌రెడ్డిలు తమ శాఖ తరపున ప్రభుత్వం విడుదల చేసిన నిధులు గురించి వివరించారు. ఎంపిపి గుండాల వజ్రమ్మ మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో చాలా పనులు పెండింగ్‌లో వున్నాయని చెప్పారు. అడంగళ్లు, పాస్‌పుస్తకాలు, ఆన్‌లైన్ పనులు వేగవంతం చేయాలని కోరారు. ఈ మండల మీట్‌లో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు రమణమ్మ, రంగమ్మ, ట్రాన్స్‌కో ఎఇ రవికుమార్‌రెడ్డిలు మాట్లాడారు. చివరగా ఎంపిడివో గండవరపు వెంకటేశ్వర్లు ఏకధాటిగా అరగంట సేపు మాట్లాడటం ప్రజాప్రతినిధులు సమావేశం నుండి వెళ్లిపోవడం కనిపించింది. ఈ సమావేశంలో జెడ్పీటీసీ చిట్టమూరు అనితమ్మ, వైస్ ప్రెసిడెంట్ తిక్కవరపు వెంకట రమణారెడ్డి, కోఆప్షన్ సభ్యులు నాగూర్, వ్యవసాయ మండలి అధ్యక్షులు బుట్టి సురేంద్రరెడ్డి, పలు శాఖల అధికారులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పోలీసులు హాజరుకావడం విశేషం.

## వేదగాయత్రి ఆలయంలో బ్రహ్మోత్సవాలు

**వింజమూరు, నవంబర్18, ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ పరిధిలోని పాపిరెడ్డినగర్‌లో వేంచేసియున్న వేదగాయత్రి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్స వాల్లో భాగంగా రెండవరోజు శుక్రవారం వేదగాయత్రి అమ్మవారికి ఉదయాన్నే ప్రత్యేకపూజలు ,అభిషేకాలు నిర్వహించారు. హోమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పసుపులేటి శివశంకర్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా శివశంకర్ శర్మ మాట్లాడుతూ గ్రామ శాంతిసౌఖ్యాలకోసం , సౌభాగ్యం కోసం అమ్మవారి కరుణా కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తూ బ్రహ్మోత్స వాలు నిర్వహిస్తున్నా మన్నారు. శనివారం ఉదయం ప్రత్యేక పూజలు శివకళ్యాణం జరుగుతుందన్నారు. సాయంత్రం గ్రామోత్స వం నిర్వహిస్తామన్నారు. కావున భక్తులు అధికసంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## రైతులకు అందుబాటులో ఎరువులు



**అల్లూరు, నవంబరు 18 ప్రభాతవార్త:** అల్లూరు మండలంలోని రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆర్‌బికె కేంద్రాలలో ఎరువులు అందుబాటులో వున్నాయని శుక్రవారం మండల వ్యవసాయాధికారి పి.వేణుగోపాలరావు తెలిపారు. రైతులు అవసరమైనంత వరకే ఎరువులను ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. ప్రస్తుతం మండలంలో బిపిటి 5204 జిలకర మసూరి రకాన్ని రైతులు ఎక్కువగా సాగు చేస్తున్నారని తెలిపారు. నారుమడులు నుంచి నాట్లు వేసేంత వరకు వ్యవసాయ పనులు సాగుతున్నాయని తెలిపారు. రైతులకు అవసరమైన ఎరువులు మార్క్‌ఫెడ్ వద్ద పుష్కలంగా వున్నాయని నత్రజని (యూరియా) ఎక్కువగా వాడకుండా తగు మోతాదులో వాడాలని దీనివల్ల తెగుళ్ల తగ్గుముఖం పడతాయని తెలిపారు.

## బిఎల్‌వోలు తప్పనిసరిగా హాజరు కావాలి

**వెంకటాచలం నవంబర్ 18, ప్రభాతవార్త:** నేడు సర్వేపల్లి నియోజకవర్గ పరిదిలో 282 పోలింగ్ కేద్రాలలో బూత్ లైవల్ అదికారులు నేడు, 20వ తేదిన ప్రతి ఒక్క బిఎల్‌వోలు వారికి కుటాయించి పోలీంగ్ కేద్రాలలో పారం =6,7, మరియు 8.స్వీరించవలెని రాష్ట్ర ముఖ్య ఎన్నిలక అదికారి జారీచేసిన అదేశాలను పాటించాలని జిల్లా కలెక్టర్ చక్రదర్‌బాబు తెలిపారు. 6,పార్మాట్లును అన్‌డ్జర్ వన్,,అన్‌డ్జర్ 2,3,4,5,6,సమాచారం సేకరించాలన్ని ఓటర్లు నమోదు అదికారులకు అందజేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు హజరు కాని బిఎల్‌వోలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉదయం 10 గంటలు నుంచి సాయంత్రం 5 గంటలకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలలో బిఎల్‌వోలు హజరుకావలని తెలిపారు.

## అఖిలభారత సహకార వారోత్సవాలు




**వింజమూరు, నవంబర్18, ప్రభాతవార్త:** వింజమూరులోని సొసైటీ కార్యాలయ ప్రాంగణంలో 69వ సహకార వారోత్స వాలు 5వ రోజు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సహకార శాఖాధికారి కె.తిరుపాలురెడ్డి హాజరయ్యారు. ముందుగా సహకార వారోత్స వాల పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా జూపల్లి రాజారావ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో తిరుపాలురెడ్డి మాట్లాడుతూ సహకార వారోత్స వాలు నవంబరు 14నుండి మొదలై 20వ తేదీ వరకు ప్రతి ఏడాది నిర్వహించడం ఆనవాయితీ అన్నారు .ఈవారోత్స వాలను దేశవ్యాప్తంగా అన్ని సహకార సంఘాల్లో నిర్వహిస్తున్నారన్నారు .గతంలో వారోత్స వాలు జిల్లా కేంద్రంలో నిర్వహించేవారని ప్రస్తుతం సహకార వారోత్స వాలను మండల స్థాయిలో సొసైటీ కార్యాలయం లో కూడా నిర్వహించాలనే ఉద్దేశంతో వింజమూరులో కార్యక్రమాలను నిర్వహించారు . వారోత్స వాలను పురస్కరించుకొని రైతులకు విధిగా అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహిస్తునారన్నారు .కేంద్ర సహకార బ్యాంక్ ద్వారా పంట రుణాలు గరిష్టంగా 3లక్షల రూపాయలను , లక్షకు 0పర్సంట్, 3లక్షలకు 7పర్సంట్ వడ్డీతో రుణాలు మంజూరు చేస్తారన్నారు .ఇతర స్వల్పకాల రుణాలు గరిష్టంగా 20లక్షలవరకు రుణాలు మంజూరు చేస్తారని 20లక్షలకు 10శాతం వడ్డీ, దీర్ఘకాలిక రుణాలు యూనిట్ ధరను అనుసరించి డైరీ, గొర్రెల పెంపకం, ట్రాక్టర్ కొనుగోలు, బోరుబావి, మోటరు , భూమి చుట్టూ కంచ, భూమి అభివృద్ధికి, ఉద్యానవన పంటలకు యూనిట్ లను అనుసరించి కాల వ్యవధి 5నుండి9సంవత్స రాల కాలం వరకు తీసుకున్న రుణానికి 9శాతం మాత్రమే వడ్డీని చెల్లించాల్సి ఉంటుందన్నారు. పర్సనల్ లోన్స్ 36నెలల గడువుతో 5లక్షల వరకు 13.75శాతం వడ్డీతో రుణం మంజూరు చేస్తామన్నారు . వ్యవసాయానికి బంగారు నగలపై రుణాలు 12నెలలలోపు చెలి ంపుతో 5లక్షలకు 7.95శాతం వడ్డీని చెల్లించాలన్నారు. ఫిష్ ఆంధ్రా పథకం 60నెలలలోపు కాలపరిమితిలో యూనిట్‌కు 23లక్షల రూపాయల వరకు 10శాతం వడ్డీతో చెల్లించాలన్నారు. బంగారు నగలు, గృహ నిర్మాణం, గృహాల తనఖా , స్థిరాస్తి తాకట్టు , వర్కింగ్ కాపిటల్ రుణం, ద్విచక్ర, కారు ల రుణాలను స్వయం సహాయక బృందాల రుణాలు , చిరువ్యాపారులకు పెట్టుబడి నిధి, వాటర్‌షెడ్, మామిడితోటలకు తమ సహకార బ్యాంక్ ద్వారా అందిస్తున్నా మన్నారు. తమ బ్యాంక్ సేవలను గ్రామీణ ప్రాంతాల్లో కూడా అందించేందుకు సిద్ధంగా ఉన్నా మన్నారు. దేశంలోనే మొట్టమొదటగా 1918లో కోఆపరేటివ్ బ్యాంక్‌ను స్థాపించారన్నారు. ఆతర్వాతనే 1935 రిజర్వ్‌బ్యాంక్, అనంతరం స్టేట్‌బ్యాంక్‌లను స్థాపించారన్నారు. సహకార బ్యాంక్ సుమారు 100సంవత్స రాలుగా రైతులకు అనేక రకాల సేవలను అందిస్తుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ తమ సహకార బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నల్లగొండ్ల సృజన, ఎజిఎంలు మధుసూధన్‌రావ్, అహ్మద్‌బాషా, ఎడ్యుకేషన్ ఆఫీసర్ శ్రీనివాసులు, స్థానిక బ్యాంక్ మేనేజర్ ఎ.రాంనారాయణ, సూపర్‌వైజర్ కామిశెట్టి మల్లిఖార్జున, సొసైటీ సిఇఒ మేకల రమణయ్య, డైరెక్టర్లు సన్నపురెడ్డి చెంచురెడ్డి, బయపురెడ్డి మురళీధర్‌రెడ్డి, రైతు సంఘ నాయకులు గణపం పెదమాలకొండారెడ్డి, మద్దూరి రాజగోపాల్‌రెడ్డి, బండి కృష్ణారెడ్డి, నీలం సంజీవరెడ్డి , షేక్ ఖాజావలి, ఆలీ, రాయుడు , సిబ్బంది పాల్గొన్నారు .

## నియోజకవర్గ స్థాయి క్రీడాజట్లు ఎంపిక

**వింజమూరు, నవంబర్18, ప్రభాతవార్త:** వింజమూరు బాలుర ఉన్నతపాఠశాలలో జగనన్న క్రీడా సంబరాల్లో భాగంగా ప్రైజ్‌మనీ కప్ లో నియోజకవర్గ స్థాయిలో కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, షెటిల్ , బాల్‌బాడ్మింటన్ తదితర క్రీడలకు సంబంధించి ఈనెల 21న వింజమూరు బాలుర ఉన్నతపాఠశాల క్రీడా మైదానంలో జట్లు ఎంపిక చేస్తామని నియోజకవర్గ క్రీడా సంబరాల ఇన్‌చార్జ్ ,. స్థానిక పిడి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ జగనన్న క్రీడా సంబరాల్లో భాగంగా నియోజకవర్గంలోని సీతారామపురం, ఉదయగిరి, వరికుంటపాడు, దుత్తలూరు, వింజమూరు , కలిగిరి, కొండాపురం, జలదంకి మండలాల్లో ఫైజ్‌మనీకప్‌లో పాల్గొనేందుకు 17సంవత్స రాలు పైబడిన యువతీ యువకులను జట్టుగా తీసుకొని ఎంపిక చేస్తామన్నారు .ఎంపికైన టీమ్ సభ్యులు ఉదయగిరి నియోజకవర్గం తరపున జిల్లా స్థాయిలో జరిగే పోటీలో పాల్గొనాల్సి ఉందన్నారు. నియోజకవర్గ టీమ్ క్రీడాకారులకు ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి క్రీడా దుస్తులను పంపిణీ చేస్తారన్నారు .కావున నియోజకవర్గ పరిధిలోని పిడిలు, పిఇటిలు , పోటీలో పాల్గొనే యువతీయువకుల ఆధార్‌కార్డ్ , పుట్టినతేదీ సర్టిఫికేట్, పాస్‌ఫోటోతో క్రీడల ఎంపికలో పాల్గొనాలని ఆయన తెలిపారు .

## గ్రంధాలయంలో ముగ్గుల పోటీలు



**ఉలవపాడు, నవంబరు 18, ప్రభాతవార్త :** 55వ జాతీయ గ్రందాలయ వారోత్స వాలలో భాగంగా ఉలవపాడు గ్రంధాలయ శాఖ ఆధ్ ్వర్యంలో విద్యార్థులకు ముగ్గుల పోటీ నిర్వహించారు. ఇందులో మొత్తం 160మంది విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే వారోత్స వాలలో భాగంగా రేపు జరగబోయే వ్యాసరచన పోటీలో కూడా అదే విధంగా పాల్గొని చివరి రోజు ఈనెల 20వ తేదిన ముగింపు వేడుకలలో బహుమతులు అందుకోవాలని గ్రంధపాలకుడు కోటేశ్వరరావు సూచించారు.

## మూఢ నమ్మకాలు విడనాడి విద్యార్థులు ప్రగతి వైపు నడవాలి



**కావలి, నవంబరు 18 ప్రభాతవార్త** విద్యార్థులు మూఢ నమ్మకాలు విడనాడి ప్రగతి వైపు నడవాలని జనవి జ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ పిలుపునిచ్చారు. కావలి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కావలి పట్టణ స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి డాక్టర్ బెజవాడ రవికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ప్రశ్నించేతత్వాన్ని అల వర్చుకోవాలన్నారు. గత 18 సంవత్సరాలుగా కావలి పట్టణంలో జనవిజ్ఞాన వేదిక నిరంతరం విద్యార్థిని, విద్యార్థులలో శాస్త్రీయ దృక్పదాన్ని పెంపొందించేందుకు చెకుముకి టాలెంట్ టెస్టులు నిర్వహిస్తుందన్నారు. అనంతరం జరిగిన చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో దాదాపు 20 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ టెస్ట్‌లో ప్రభుత్వ పాఠశాలల విభాగంలో 8వ వార్డు మున్సిపల్ హైస్కూలు ప్రధమ స్థానాన్ని, పాతవూరు మున్సిపల్ హై స్కూలు ద్వితీయ స్థానాన్ని, కావలి జిల్లా పరిషత్ బాలుర హైస్కూలు తృతీయ స్థానాన్ని సాధించాయి. ప్రైవే ట్ పాఠశాలల విభాగంలో ఆర్ఆర్ పబ్లిక్ స్కూలు ప్రధమ స్థానాన్ని, చైతన్య స్కూలు ద్వితీయ స్థానాన్ని, నలంద హైస్కూలు తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక గాదిరెడ్డి హరనాధ్, కోశాధికారి టి.సుబ్బరాయశర్మ, జిల్లా నాయకులు ఆకుల రమణయ్య, ఉపా ధ్యక్షులు పాపిశెట్టి జానకిరాం, సహాయ కార్యదర్శులు ఎస్.కె.ఖాదర్‌బాషా, శ్రీకర్ల వెంకయ్య, కార్యవర్గ సభ్యురాలు చాకలకొండ శారద, వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇవోపిఆర్‌డి ఆకస్మిక తనిఖీలు



**బిట్రగుంట, నవంబరు 18 ప్రభాతవార్త** బోగోలు మండలం ఎస్వీపాళెం, సిఆర్‌పాళెం పంచాయతీలలోని సచివాలయాల్ని, ఎస్‌డబ్ల్యుపిసి సెంటర్లను మండల ఇవోపిఆర్‌డి శ్రీదేవి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయాలలో రికార్డులతో పాటు సిబ్బంది పనితీరు, వివిధ పథకాల కింద అర్హత పొందిన లబ్దిదారుల జాబితా, స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలతో పాటు చెత్త నుండి సంపద తయారీ చేసే కేంద్రాలను ఆమె పరిశీలించారు. గ్రామాలలో జగనన్న స్వచ్ఛ సంకల్పం క్రింద పారిశుధ్య కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టాలని, డ్రైడే పాటించాలని, ప్రస్తుత సీజన్‌లో అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ఆమె వెంట సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆధార్‌కార్డు నవీకరణ తప్పనిసరి

**బిట్రగుంట, నవంబరు 18 ప్రభాతవార్త** ప్రభుత్వ ఆదేశాల మేరకు పదేళ్ల క్రింద ఆధార్‌కార్డు పొందిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా నవీకరించుకోవాలని ఎంపిడివో రేవూరు గోవిందరావు సూచించారు. మండలంలోని సచివాలయాల్లో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాలలో నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రధానంగా 2010 నుంచి 2016 మధ్యలో ఆధార్‌కార్డు పొంది మధ్యలో ఎలాంటి చిరునామా, మార్పులు చేసుకోని వారు తప్పనిసరిగా నవీకరించుకోవాలన్నారు. ఆయా కేంద్రాలకు ఒరిజనల్ అధార్‌కార్డుతో పాటు ఒరిజనల్ డాక్యుమెంట్లు తీసుకెళ్లాలన్నారు.

## నేటి నుంచి ఉచిత బియ్యం పంపిణీ

**బిట్రగుంట, నవంబరు 18 ప్రభాతవార్త** బోగోలు మండలంలోని అన్ని రేషన్ దుకాణాలలో ఈ నెల 19వ తేదీ నుండి 28వ తేది వరకు ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన పథకం కింద ఎస్సీ, ఎస్టీ, అంత్యోదయ, అన్నపూర్ణ రేషన్‌కార్డుదారులకు సభ్యునికి ఐదు కిలోల వంతున ఉచితంగా బియ్యాన్ని పంపిణీ చేయనున్నట్లు మండల తహశీల్దార్ లక్ష్మీనారాయణ తెలిపారు. లబ్దిదారులందరూ రేషన్ దుకాణాలకు వెళ్లి బియ్యాన్ని పొందవచ్చునని తెలిపారు. అలాగే రేషన్ దుకాణదారులు సమయపాలన పాటించి లబ్దిదారులకు పంపిణీ చేయాలని ఆయన ఆదేశించారు.

## గ్రంధాలయంలో విద్యార్థులకు పోటీలు



**కావలి రూరల్, నవంబరు 18 ప్రభాతవార్త** 55వ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని కావలి వెంగళరావునగర్‌లోని శాఖ గ్రంథాలయంలో శుక్రవారం గ్రంథాలయ అధికారిణి ఎస్.సునీత ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు చిత్రలేఖన, వ్యాసరచన, వక్తృత్వ, క్రీడలకు సంబంధించిన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు గ్రంథాలయ వారోత్సవాల ముగింపు రోజు బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందని గ్రంథాలయాధికారిణి సునీత తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది పి.సుధాకర్ పాల్గొన్నారు.

## డిసెంబరు 5న పెన్షనర్ల సర్వసభ్య సమావేశం

**కావలి రూరల్, నవంబరు 18 ప్రభాతవార్త** కావలి తాలూకా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘ సర్వసభ్య సమావేశం డిసెంబరు 5వ తేది ఉదయం 10 గంటలకు కావలి పెన్షనర్ల భవనంలో జరుగుతుందని ఈ సంఘం అధ్యక్షులు ఆకుల రమణయ్య తెలిపారు. ఈ సమావేశంలో సంఘ 2021-22 ఆర్థిక సంవత్సర జమా, ఖర్చుల ఆమోదం, గత సంవత్సర కాలంలో సంఘం చేపట్టిన కార్యక్రమాలపై సమీక్ష జరుగుతుందని తెలిపారు. అనంతరం రానున్న మూడు సంవత్సరాల కాలానికి నూతన కమిటీ ఎన్నిక జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి సంఘ సభ్యులైన పెన్షనర్లందరూ హాజరుకావాలని ఆయన కోరారు.

## చుంచులూరులో ఘనంగా అయ్యప్ప పూజ



మర్రిపాడు, నవంబర్18, ప్రభాతవార్త: మండలంలోని చుంచులూరులో అయ్యప్పస్వామి పూజా కార్యక్రమాన్ని జొన్నా సత్యనారాయణ-అరుణమ్మ దంపతుల ఆధ్వర్యంలో వారి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి మర్రిపాడు, అనంతసాగరం, కలువాయి తదితర మండలాల నుండి అయ్యప్పస్వాములు పాల్గొని భజనలు నిర్వహించారు. అనంతరం అయ్యప్పస్వాములకు బిక్షకు ఏర్పాటు చేశారు.

## నేడు 4 గంటల పాటు విద్యుత్‌కు అంతరాయం



**కోవూరు, నవంబరు18 ప్రభాతవార్త** : కోవూరులోని 33/11 కేవీ సబ్ స్టేషన్, ఎన్‌టీఎస్‌లోని పలు విభాగాలను శనివారం పూర్తిస్థాయిలో మరమ్మతు చేస్తున్న దృష్ట్యా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు కోవూరులోని మూడు సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. స్థానిక డీఈ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ మూడు సబ్‌స్టేషన్ల పరిధిలోని వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలన్నారు.

## ఓటరు ఆధార్ సీడింగ్‌పై ప్రత్యేక డ్రైవ్



**అనంతసాగరం, నవంబర్18, ప్రభాతవార్త:** అనంతసాగరం మండలంలోని అన్నిపోలింగ్ కేంద్రాల్లో ఓటు ఆధార్ అనుసంధానంపై శని, ఆదివారాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ అన్నదాత వెంకటరమణరావ్ తెలిపారు. శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండురోజులపాటు నిర్వహించే స్పెషల్ డ్రైవ్‌లో బూత్‌లెవల్ అధికారులు తప్పనిసరిగా పోలింగ్ కేంద్రాల్లో ఉండాలన్నారు. ఓటుకలిగిన ప్రతి ఒక్కరూ వారి ఆధార్ను తప్పనిసరిగా అనుసంధానం చేసుకోవాలన్నారు. రెండురోజులపాటు నిర్వహించే ఈకార్యక్రమాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బూత్‌లెవల్ అధికారులు విధి నిర్వహణలో అశ్రద్ధ చేయకుండా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ప్రదీప్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఎద పరీక్షలు తప్పనిసరిగా చేపట్టాలి



**కోవూరు, నవంబరు18 ప్రభాతవార్త :** పశువులకు గానీ, ఆవులకు గానీ అవి ఎదకు వచ్చినప్పుడు మాత్రమే కృత్రిమ గర్భధారణ చేసేలా పశుసంవర్ధక శాఖ సహాయకులు దృష్టి పెట్టాలని డీఎల్‌డీఏ ఎగ్జిక్యూటివ్ అధికారి డాక్టర్ సోమయ్య అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశువైద్యశాలలో శుక్రవారం ఎదకు వచ్చిన పశువులకు ఆయన స్వయంగా పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రీయ గోకుల్ మిషన్ సహకారంతో ప్రవేశపెట్టిన పెయ్యదూడల ఉత్పత్తిపై గ్రామాల్లోని పాడిరైతులు అవగాహన చేసుకుని మేలుజాతి పశువుల ఉత్పత్తి జరిగేలా సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన ఎద పరీక్షలు నిర్వహించి సంబంధిత రైతుకు మందులు కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ మాలకొండయ్య, ఏవో ఎస్‌కే సజ్జాద్ అహ్మద్, తదితరులు ఉన్నారు.

## బీపీ, షుగర్ పేషెంట్లు క్రమం తప్పకుండా మందులు వేసుకోవాలి



**పడుగుపాడు (కోవూరు, )నవంబరు18 ప్రభాతవార్త :** బీపీ, షుగర్ సోకిన రోగులు క్రమం తప్పకుండా మందు లు వేసుకుని తమ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వై ద్యులు డాక్టర్ ఇర్ఫాన్ తెలిపారు. కోవూరు మండలం లోని పడుగుపాడు పంచాయతీ గ్రామ సచివాలయం-2 లోని పలు గృహాలను శుక్రవారం ఆయన స్వయంగా పరిశీలించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ పథకంలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. రోగులు కూడా వైద్యులు చెప్పిన సలహాలు సూచనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## ప్రాథమిక దశ నుంచి పుస్తక పఠనం తప్పనిసరి



**కోవూరు, నవంబరు18 ప్రభాతవార్త :** . ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి పుస్తక పఠనం చేయడం వలన అనేక ఉపయోగాలు ఉన్నాయని కోవూరు గ్రంథాలయ బాండాగారి జె. సురేంద్రరెడ్డి తెలిపారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని కోవూరు, యాల్లయపాలెం గ్రామాల్లో 59వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలో అనేక మహనీయులకు సంబంధించిన పుస్తకాలు ఎన్నో ఉన్నాయని, వాటిని పూర్తిగా విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వై. యుగంధర్‌రెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## సివిల్ ఇంజనీర్ రంగంలో ఈ ట్యాబ్స్ కిలకపాత్ర



**గంగవరం(కోవూరు,) నవంబరు18 ప్రభాతవార్త :** సివిల్ ఇంజనీరింగ్ రంగంలో ఈ ట్యాబ్స్ సాంకేతికత కీలకపాత్ర పోషిస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్‌కుమార్ తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ ట్యాబ్స వర్క్‌షాప్ శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ట్యాబ్స్ ఎపై నాల్గవ సంవత్సరం విద్యార్థులకు సమగ్రమైన అవగాహన కల్పించే ప్రధాన లక్ష్యంతో ఈ వర్క్‌షాప్‌ను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ట్యాబ్స్ సాంకేతికత వివిధ నిర్మాణ రూపకల్పనలో కీలకపాత్ర పోషించడమే కాకుండా ఏ విధమైన నిర్మాణానికైనా శీఘ్రగతిన నమూనాలు తయారు చేయడంలో సివిల్ ఇంజనీర్లకు సహాయపడుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఐఐసీసీ విభాగాధిపతి డాక్టర్ పి. చక్రపాణి, సివిల్ విభాగాధిపతులు పి. ఉమా సాయికృష్ణ, సమన్వయకర్త వి. రాధాకృష్ణ, శిక్షకులు శ్రీకాంత్, భ్రమరేష్, అధ్యాపకులు ఉన్నారు.

## ఘనంగా కార్తీక శుక్రవారం పూజలు

**కోవూరు, నవంబరు18 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో కార్తీక మాసంలో వచ్చే శుక్రవారం పర్వదినం సందర్భంగా ఆలయంలో స్వామివారికి, అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాధం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజలను చేపట్టారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహన అధికారి బి. దర్గయ్య, ఆలయ చైర్మన్ బి. సురేష్, ధర్మకర్తలు ఏ. హనుమారెడ్డి, పి. మోహన్, సంపూర్ణమ్మ, భక్తులు ఉన్నారు.

## ఆధార్ ప్రత్యేక క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి



**లేగుంటపాడు(,కోవూరు,) నవంబరు18 ప్రభాతవార్త :** కోవూరు మండలం లోని లేగుంటపాడు, చెర్లోపాలెం, మోడేగుంట, వేగూరు పంచాయతీల్లో ప్రత్యేకంగా మొబైల్ ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నామని, ఈ సేవలను సం బంధిత గ్రామాల్లోని లబ్దిదారులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసు కోవాలని ఎంపీడీవో శ్రీహరి తెలిపారు. కోవూరు మండలంలో ఈ నెల 18,19, 23,24,25తేదీల్లో ఈ మొబైల్ ఆధార్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఆధార్ కార్డు తీసుకుని 10 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈ క్యాం పులో తమ సేవలను ఉపయోగించుకోవాలన్నారు.

## సూపర్‌స్టార్ కృష్ణకు ఘనంగా నివాళి




**నెల్లూరు టౌన్, నవంబరు 18, ప్రభాతవార్త:** సినీ ప్రపంచంలో రారాజుగా పేరు పొందిన గొప్ప నటులు, సూపర్‌స్టార్ కృష్ణ ఆత్మకు శాంతి చేకూరాలని పినాకిని యూత్ వెల్‌ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.మురళీమోహన్‌రాజు పేర్కొన్నారు. పినాకినీ యూత్ వెల్‌ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నెల్లూరు బాలాజీనగర్‌లో గీతామయి వృద్ధుల ఆశ్రమం నందు సంతాప సభ జరిగింది. ముందుగా కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మురళీమోహన్‌రాజు మాట్లాడుతూ కృష్ణ పూర్తిపేరు ఘట్టమనేని శివరామకృష్ణమూర్తి అని, ఆయన బుర్రిపాళెంలో 1943 మే 31వ తేదీన జన్మించారని తెలిపారు. హైదరాబాద్‌లో పద్మాలయ స్టూడియోను నిర్మించారని అన్నారు. సుమారుగా 350 చిత్రాలు నటించిన ఆయన పలు చిత్రాలకు నిర్మాతగా ఉన్నారని పేర్కొన్నారు. ఆయన మరణం కోట్లాది మంది అభిమానులను శోకసముద్రంలో మునిగారన్నారు. సమాజం మెచ్చుకోదగిన ఎన్నో గొప్ప గొప్ప చిత్రాలలో నటించి తెలుగు సినిమాను ప్రపంచ స్థాయికి ఎదిగేలా కృషి చేసిన సూపర్‌స్టార్ కృష్ణను తెలుగు ప్రేక్షకులు ఎన్నటికీ మర్చిపోలేరని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛంధ సంస్థల ఐక్యవేదిక అధ్యక్షుడు తమ్మినేని పాండు మాట్లాడుతూ సినీ రంగంలో ఎన్నో ప్రయోగాత్మక చిత్రాలు నటించిన సూపర్‌స్టార్ కృష్ణ లేకపోవడం యావత్తు భారతదేశానికి తీరని లోటని వివరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు వై.చంద్రశేఖర్‌రెడ్డి, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 21న టిడిపి నియోజకవర్గ స్థాయిసమన్వయ కమిటీ సమావేశం

**కలిగిరి, నవంబర్18, ప్రభాతవార్త;** ఈనెల 21న ఉదయగిరి నియోజకవర్గ స్తాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలుగుదేశంపార్టీఉదయగిరి ఇన్చార్జ్ బొల్లినేని వెంకట రామారావు ఓ ప్రకటనలో తెలిపారు. టిడిపి కుటుంబసభ్యులతో కలసి జరుపుకునే ఈసమావేశానికి ఉదయగిరి నియో జకవర్గంలోని 8మండలాలకు చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలు విరివిగా తరలిరావాలన్నారు. సమన్వయ కమిటీ సమావేశం అనంతరం మండలాల క్లస్టర్ సమావేశాలు, క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీల ఇన్చార్జ్‌లతో ప్రత్యేక సమావేశం ఉంటుందన్నారు.

## గ్రందాలయంలో అతిధులకు సన్మానం



**సంగం నవంబర్ 18 ప్రభాతవార్త** సంగం శాఖా గ్రంధాలయం నందు శుక్రవారం 55 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా సంగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వికాస్ పాఠశాల విద్యార్ధిని విద్యార్ధులకు చిత్రలేఖనం, వ్యాసచరన వకృత్వ క్విజ్ పోటీలను సంగం శాఖా గ్రంధాలయ ఆవరణంలో నిర్వ హించారు. ఈకార్యక్రమానికి సంగం ఆర్యవైశ్య నాయకులు అనుమాల శెట్టి రామారావు, రాచపూటి రమేష్‌బాబు, సోమిశెట్టి ప్రభాకర్, దుగ్గి వెంకటేశ్వర్లు హాజరైయ్యారు. ఈకార్యక్రమానికి క్విజ్ మాష్టార్ ఎలమందల మాల్యాద్రి, ఆళ్ల ప్రసాద్, పారెస్టు డిప్యూటి రేంజర్ హాజరైయ్యారు. ఈకార్యక్రమానికి పూర్తి స్దాయిలో సహకారం అందించిన వారందరికి లైబ్రరియన్ రవీంద్రరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పూర్వ విద్యార్దుల చేయూత



**ఉదయగిరి నవంబర్ 18 ప్రభాతవార్త** ఉదయగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1990-91 బ్యాచ్ ఉదయగిరి బిసి కాలనీకి చెందిన నిరుపేద అయిన మస్తాన్‌కు జీవనాధారం కోసం ఎం పద్మజా ఆమె తల్లి జ్ఞాపకార్ధంకొత్త రిక్షాను అందించారు. ఇటీవల 90-91 బ్యాచ్ పూర్వ విద్యార్దులు సమ్మేళనంలో మస్తాన్ యొక్క కుటుంబ పరిస్థితి సరిగా లేకపోవడంతో విద్యార్దులు స్పందించి ఆయన జీవనాదారం కోసం రిక్షా ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో ఎండి మన్సూర్ ఆలీ, మున్నీ, సురేష్, ఖాజామస్తాన్, సందానీ, మురళీ, పాల్గోన్నారు.

## ఉదయగిరిలో మాదిగల చైతన్య సదస్సు



**ఉదయగిరి నవంబర్ 18 ప్రభాతవార్త** ఉదయగిరిలో ఏపి ఎంఆర్‌పిఎస్ ఆద్వర్యంలో మాదిగల చైతన్య సదస్సు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అద్యక్షులు దాసరి సువర్ణరాజు ముఖ్య అతిధిగా పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దళితుల కోసం ఎన్నో ఉద్యమాలు, ఎన్నో సంఘాలు ఏర్పడ్డాయని కాని అవి ఏమి కూడా దళితుల అభ్యున్నతికి దోహదపడే విధంగా తమ కార్యక్రమాలను నిర్వహించలేదన్నారు. ఎన్నో సంవత్సరాలుగా కొందరు రాజకీయ పార్టీలకు తొత్తులుగా మారి దళితులను దళితులే మోసం చేసే స్దాయిలో దిగజారారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏపి ఎంఆర్‌పిఎస్ యొక్క ముఖ్య ఉద్దేశం దళితులలో అక్షరజ్ఞానం పెంపొందించడమేనని తెలిపారు. నేటి నుండి ప్రతి ఊరిలో, ప్రతి వాడలో, అక్షర జ్ఞానం పెంపొందించే విధంగా ఏపిఎంఆర్‌పిఎస్ కార్యక్రమాలుంటాయని తెలిపారు. ఈకార్యక్రమంలో వేగూరు విజయ్‌కుమార్, నల్లిపోగు ప్రసాద్, గడ్డం వెంకటయ్య, ఏసుపోగు బాబు, రావినూతల పవన్‌కుమార్, తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా నాయిబ్రాహ్మణ ధన్వంతరి కార్తిక వనభోజనాలు



**బుచ్చి నవంబర్ 18 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో కార్తికమాసం పురస్కరించుకొని ధన్వంతరి నాయిబ్రాహ్మణులు నగరంలోని స్థానిక కనిగిరి రిజర్వాయర్ వద్ద వున్న శివాలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా కనిగిరి రిజర్వాయర్‌లోని శివలింగానికి పూజలు,అభిషేకాలు నిర్వహించారు. ధన్వంతరి జయంతి వేడుకలు ఘనంగా నిర వ్రహించారు. పూజా కార్యక్రమాల అనంతరం వనబోజనాలు చేశారు. నాయి బ్రాహ్మణుల కుటుంబసభ్యులు పెద్ద ఎత్తున హాజరైయ్యారు. అనంతరం వాయిద్య కళాకారులచే సంగీత కచ్చేరి నిర్వహించి నాయిబ్రాహ్మణుల కుల దైవం ధన్వంతరిని పూజించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా కమీషనర్ లింగారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



కార్యక్రమాల అనంతరం గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆద్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ చంద్రశేఖర్,విజయ్‌కుమార్, ఆద్వర్యంలో బిపి,షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు పంపీణి చేశారు. ఈకార్యక్రమంలో భాగంగా కమీషనర్ కళాకారులను సన్మానించి జ్ఞాపికలు అందజేశా రు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ గౌరవాద్యక్షులు ఈదర శ్రీనివాసులు, వైకాపా రూరల్ యువత అద ్యక్షులు చిరమణ సురేష్, వాయిద్య కళాకారులు జిల్లా అద్యక్షులు ఆళ్లూరు శ్రీహరి,ప్రధాన కార్యదర్శి మంగళపూరి శివశంకర్, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి సూరాయపాళెం పవన్‌కుమార్,మాజీ కోశాధికారి జొన్నవాడ సతీష్ కుమార్, గౌరవ సలహాదారులు జువ్వలదిన్నె శ్రీనివాసులు, నాయిబ్రహ్మణ యువత అద్యక్షులు పచ్చారా జు,నాయిబ్రాహ్మణ కుటుంబసభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ లాంఛనాలతో ఎస్ఐ అంత్యక్రియలు



**బిట్రగుంట, నవంబరు 18 ప్రభాతవార్త** నెల్లూరు దిశ పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి.రమేష్(59) అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛ నాలతో శుక్రవారం బోగోలులో నిర్వహించారు. మండలంలోని విశ్వనాధరావుపేటకు చెందిన రమేష్ దిశ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా నెల్లూరులో విధులు నిర్వహిస్తున్నారు. గత నెల రోజులుగా పలు అనారోగ్య కారణాల వల్ల చెన్నైలోని ఓప్రైవేట్ ఆసుపత్రిలో గురు వారం మృతి చెందారు. మృతదేహాన్ని స్వగ్రామమైన విశ్వనాధరావుపేటకు తీసుకురాగా శుక్రవారం జిల్లా అడిషినల్ ఎస్పీ హిమవతి, కావలి డిఎస్పీ వెంకట రమణ, కావలి రూరల్ సిఐ రాజేష్, నెల్లూరు డివిజన్ పోలీస్ అధికారులు మృతదేహానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బిట్రగుంట ఎస్ఐ చినబలరామయ్య ఆధ్వర్యంలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఎస్ఐ రమేష్ మృతికి పలువురు సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## టూ వీలర్ మెకానిక్స్ సభ్యత్వ నమోదు



**వెంకటాచలం నవంబర్ 18 ప్రభాతవార్త** టూ వీలర్ మెకానిక్స్ అందరు సభ్యత్వ నమోదు చేసుకోవాలని మెకానిక్స్ అసోషియేన్ యూనియన్ రాష్ట్ర ఉపాద్యాయక్షలు ఉమ్మడి నెల్లూరు జిల్లా అద్యక్షులు మొహమ్మద్ బదురుద్దీన్ తెలిపారు.టూ వీలర్ మెకానిక్స్ సంక్షేమాని అభివృద్ధి పదంలో నడింపేందుకు,వారి సమస్యలను పరిష్కరించేందుకు టూ వీలర్ మెకానిక్స్ యూనియన్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.ప్రతి ఒక్క మెకానిక్‌కు ఐడెంట్ కార్డులు అందజేస్తామన్నారు.యూనియన్ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.ఆపద సమయంలో మెకానిక్స్‌కు యూనియన్ అండగా ఉంటుందరన్నారు.ఈకార్యక్రములో జిల్లా ప్రదాన కార్యదర్శి,పఠాన్ నజీర్,ఖాన్‌లను శాలువతో సన్మానించారు.ఈకార్యక్రములో ఎన్ హెచ్ జమీర్, షేక్ మహబూబ్, భాషా, సయ్యద్‌భాషా, సురేష్, సమీర్, తదితరులు పాల్గొన్నారు.

## కసుమూరు దర్గాలో జబర్దస్త్ టీమ్



**వెంకటాచలం నవంబర్ 18 ప్రభాతవార్త** ప్రముఖ పుణ్య క్షేత్రమైన కసుమూరు మస్తాన్‌వలీ దర్గాలో శుక్రవారం జబర్దస్త్ టీమ్ దర్గాలో ప్రత్యేక పూజలు చేశారు.దర్గా ముజావర్లు ఎం,ఎస్ మెహమ్మద్, కేఎస్ తాజు, దర్గాలో ఘనంగా స్వాగతన పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువతో సన్మానించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.జబర్దస్త్ టీమ్ దర్గాకు రావడంతో భక్తులు పోటాలు దిగేందుకు పోటి పడ్డారు.

## ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తా



**ఉదయగిరి నవంబర్ 18 ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలోని సామాజిక ఆరోగ్యకేంద్రాన్ని ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఠాగూర్ మరియు హాస్పటల్ సిబ్బందితో కలిసి సమావేశం నిర్వహించారు.సామాజిక ఆరోగ్యకేంద్రానికి సంబంధించిన హెచ్‌డిఎస్ నిధులు వినియోగంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి మాట్లాడుతు హెచ్‌డిఎస్ నిధులను సక్రమంగా వినియోగించి ఆసుపత్రికి కావల్సిన అత్యవసర వనరులను సమకూర్చుకోవాలని తద్వారా ఆసుపత్రికి వచ్చే పేదవారికి సరైన వైద్యం అందించాలని సూచించారు. అంతే కాకుండా అవసరమైతే తాను కూడా తన సొంత నిధుల నుండి ఆసుపత్రి అభివృద్ధి నిధులు కేటాయిస్తానని తెలిపారు. రాబోవు రోజులలో 20 కోట్లతో ఆసుపత్రిని అభివృద్ధి చేసే విధంగా కొత్త భవనాలు కట్టిస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదలకొరకు ఎన్నో ఆరోగ్య పథకాలు ప్రవేశపెడితు ప్రతి వైద్యం ప్రభుత్వ ఆసుపత్రిలలో జరిగే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారని అందుకు మనంఅందరం ఆయనకు రుణపడి ఉండాలని కోరారు.ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే మేకపాటితోపాటు ఆసుపత్రి వైస్ చైర్మన్ హైజాక్ ప్రవీణ్,ఉపసర్పంచ్ ముత్తూజా,గాజుల ఇమ్రాన్, సిఐ గిరిబాబు, ఆసుపత్రి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం గడపగడపకూ మన ప్రభుత్వం



**కలిగిరి,నవంబర్18, ప్రభాతవార్త;**మీగడపకు వచ్చి మీసమస్యలను తీర్చేందుకే మన ముఖ్యమంత్రి గడపగడపకూ మన ప్రభుత్వం అనే కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రతి యంఎల్‌ఏని ప్రజల వద్దకు పంపడం జరిగిందని ఉదయగిరి శాసన సభ్యులు మేకపాటి చంద్ర శేఖర్‌రెడ్డి తెలిపారు.గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో బాగంగా శుక్రవారం కలిగిరి మండలంలోని గుడ్లదొన సచివాలయ పరిదిలో తూర్పుదుడ్లదొన గ్రామంలో యంఎల్ఏ పర్యటించారు.ఈసందర్బంగా గ్రామంలో, కాలనీలలో గడపగడపకూ తిరుగుతూ ప్రజల యోగ క్షేమాలు తెలుసుకున్నారు. మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందుత్నాయా లేదా అంటూ ప్రతిఒక్కరినీ అడుగుతూ ప్రజల అడిగిన సమస్యల్ని అదికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కరించాలన్నారు.ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యంఎల్ఏ మాట్లాడుతూ ప్రజలకు ఏముఖ్యమంత్రీ చేయని విదంగా జగన్‌ప్రభుత్వం చేస్తుందన్నారు. జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతున్నాయా! ప్రభుత్వం పనితీరుపై ప్రజల అబిప్రాయాలను తెలుసుకునేందుకే యంఎల్ఏ మీఇంటికి రావడం జరిగిందన్నారు. దీనితోనే ప్రభుత్వం పనితీరు ప్రజలకుఅ ర్థమై పోతుందన్నారు. ప్రజలు నేరుగా తమ సమస్యలు శాసనసబ్యుని సమక్షంలో చెప్పుకునే అవకాశంకల్పించడం ఒక్క జగన్మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. అందుకే ప్రజలు జగనన్నే కావాలి, జగనన్నే రావాలని కోరుకుంటున్నారన్నారు.ఇలాంటి ముఖ్యమంత్రి మనకు పదికాలాలపాటు ఉండాలన్నారు.అందుకనే ప్రజలుకూడా రాబోయే24ఎన్నికల్లో జగనన్నను,ఉదయగిరిలో తనను గెలిపించాలని తెలిపారు.ప్రజలకు ఏసమస్య వచ్చినా అందుబాటులో ఉంగేవ్యక్తిగా తనకు పేరుందని ఈ పేరును నిలుపుకుంటానని మాటస్తున్నాని మేకపాటి తెలిపారు.శిద్దన కొండూరు సిపిసియస్ ప్రసిడెంట్ దగుమాటి ఆదిశేషారెడ్డి ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలోమండల వైసిపి కన్వీనర్‌కాటం రవీంద్రారెడ్డి, కుదుముల దిన్నిపాడు సింగిల్ విండో అద్యక్షులు మల్లికార్జున సిఐ శాంబశివరావు, యంపిడిఓ కళాదర్ , మండల నాయకులు, సచివాలశిబ్బంది, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్టు ద్వారా రూ.40 వేల బాండ్లు అందజేత



**కోవూరు, నవంబరు18 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ పరిధిలోని గౌతమ్ నగర్‌కు చెందిన రక్షిత తండ్రి ఇటీవల కిడ్నీ సంబంధిత వ్యాధితో మృతిచెందాడు. గడపగడపకు కార్యక్రమంలో భాగంగా ఈ విషయం తెలుసుకున్న కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి శుక్రవారం జిల్లా కలెక్టర్ కేవీఎన్ చక్రధర్‌బాబు చేతుల మీదుగా నాయుడు రక్షిత, నాయుడు వర్షితలకు చెరో 20 వేల చొప్పున పడుగుపాడు సహకార సొసైటీలో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి దానికి సంబంధించిన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేస్తున్న ఇటువంటి కార్యక్రమాలను కలెక్టర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ చైర్మన్ కె. రంగారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, సునీల్, శేషయ ్య, తదితరులు ఉన్నారు.

## జగనన్న గోరుముద్దలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి



**కోవూరు, నవంబరు18 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన జగనన్న గోరుముద్ద పథకంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా అమలు చేసేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉందని జెడ్పీటీసీ సభ్యురాలు కె. శ్రీలత తెలియజేశారు. కోవూరులోని జేబీఆర్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంపీడీవో శ్రీహరితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మెనూను సక్రమంగా అమలు చేయాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఈ పథకంపై అవగాహన చేసుకుని పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థి తప్పనిసరిగా భుజించేలా వారు కూడా సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కూడా ఈ పథకం అమలు పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఇటీవల జరిగిన పలు కార్యక్రమాల్లో పాఠశాల ఉపాధ్యాయులకు, నిర్వాహకులకు సూచించారన్నారు. ఈ సందర్భంగా వారు భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర ఏపీఎం వెంకటస్వామి, సీసీ రాజశేఖర్, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు రవి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## రియల్ ఎస్టేట్స్ వల్ల కొనదిన్నె గిరిజన కాలనీకి ప్రమాదం పొంచి ఉంది



**కావలి, నవంబరు 18 ప్రభాతవార్త** రియల్ ఎస్టేట్స్ వల్ల కొనదిన్నె గిరిజన కాలనీకి ప్రమాదం పొంచి వుందని సిపియం నేతలు తెలిపారు. కావలి పట్టణ 6వ వార్డు కొనదిన్నె గిరిజన కాలనీలో శుక్రవారం సిపియం నాయకులు పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గిరిజన కాలనీలోకి నీళ్లు వచ్చి ఇబ్బందులకు గురైన గిరిజనులతో వారు మాట్లాడారు. ఎప్పుడూ లేని విధంగా ఈ సంవత్సరం కురిసిన వర్షాలకు వీధులన్ని నిండి ఇళ్లలోకి నీరు రావడం జరిగిందని గిరిజనులు తెలిపారు. దీనివల్ల చాలా ఇబ్బందులు పడ్డామని తెలిపారు. నీళ్ల రావడానికి కారణం కాలనీ చుట్టూ పెద్దపెద్ద ప్రహరీ గోడలు కట్టడంతో నీళ్ల బయటకు వెళ్లలేక లోపలే నిలబడి ఇళ్ళలోకి నీళ్ల రావడం జరిగిందని తెలిపారు. ఈ రియల్ ఎస్టేట్ వల్లనే ఇబ్బందులకు గురయ్యామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సిపియం నాయకులు పసుపులేటి పెంచలయ్య, ఎర్రంశెట్టి కృష్ణమోహన్, జి.మధుసూదన్‌రావు, రాకేష్‌లు మాట్లాడుతూ ఇది చాలా అన్యాయమన్నారు. కాలనీ చుట్టూ కొంతమంది అధికార పార్టీ నాయకులు రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేయడం వల్ల కాలనీ ఆనుకొని పెద్దపెద్ద ప్రహరీ గోడలు నిర్మించడం వల్ల వర్షపు నీరు బయటకు పోలేక ఈ పరిస్థితి వచ్చిందన్నారు. రాబోవు రోజులలో ఈ కాలనీ ప్రమాదంలో పడే పరిస్థితి వుందన్నారు. ప్రభుత్వ అధికారులు ఈ కాలనీని పరిశీలించి గిరిజనులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. గిరిజనులకు న్యాయం జరిగేంత వరకు వారికి అండగా వుంటామని తెలిపారు.

## అల్ట్రాసౌండ్‌తో శిశు మరణాలను తగ్గించవచ్చు



**నెల్లూరు నవంబర్ 18, ప్రభాతవార్త-వైద్యం** బిడ్డ పుట్టిన వెంటనే అల్ట్రాసౌండ్ పరీక్షలు చేసి బిడ్డలో ఏమైనా లోపాలు ఉన్నాయేమో కనుగొనడం ద్వారా శిశు మరణాలను తగ్గించవచ్చని అపోలో స్పెషాలిటీ ఆసుపత్రి చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ రూప, డాక్టర్ రఫిలు వెల్లడించారు. . శుక్రవారం నగరంలోని చిల్డ్రన్స్ పార్కు సమీపంలో ఉన్న ఆ ఆసుపత్రిలో ఇండియన్ అకాడమీ ఆఫ్ పిడియాట్రిక్స్ సారధ్యంలో జరిగే ఏపి పెడికాన్-2022 కాన్ఫరెన్స్‌లో భాగంగా పెడికాన్ వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ వైద్యశాల చిన్నపిల్ల వైద్యులు రూప. రఫి ఆధ్వర్యంలో జరిగిన ఈ వర్క్‌షాపుకు రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన చిన్నపిల్లల వైద్యులు భారీ సంఖ్యలో హాజరైయ్యారు. ఈ కార్యక్రమాన్ని అపోలో స్పెషాలిటీ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ శ్రీరామ్‌సతీష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం విలేఖరుల సమావేశం వర్క్‌షాపు ముఖ్యోద్ధేశ్యాన్ని వివరించారు. అందులో భాగంగా చిన్నపిల్లల వైద్యులు రూప, రఫిలు పాయింట్ ఆఫ్ కేర్ అల్ట్రాసౌండ్(పోకస్) అనే అంశంపై ప్రసంగించారు. అల్ట్రాసౌండ్ పరీక్షల నిర్వహణలో నూతనంగా రాబడిన మార్పులను తెలియచేశారు. అదేవిధంగా పాయింట్ ఆఫ్ కేర్ అల్ట్రాసౌండ్‌పై రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన చిన్నపిల్లల వైద్యులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమం తమకు ఎంతో ఉపయోగపడుతుందని, తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అపోలో యాజమాన్యానికి ఈ సందర్భంగా వారు ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ రేడియాలజీ విభాగాధిపతి డాక్టర్ గాయత్రి, డాక్టర్ పరమేష్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేద వారికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం



**సైదాపురం, నవంబరు 18, ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పేదవారికి సంక్షేమ పథకాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఆనం రామనారా యణ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని గిద్దలూరు గ్రామంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాలపై వివరిస్తూ పథకాల అమలుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి కీర్తి శేషులు డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆలోచన విధానానికి అనుగుణంగా ఆయన కుమారుడైన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అర్హులైన ప్రతి పేదవారికి కులం, మతం, పార్టీలకు సంబంధం లేకుండా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అందిస్తున్నారని తెలిపారు. ప్రజల వద్దకే పాలన అంటూ మండల కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరగకుండా గ్రామాల్లో సచివాలయాలకు శ్రీకారం చుట్టి మీ సేవకులుగా అధికారులను నియమించి మీ ముంగిట ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపూరు ఏఎంసీ చైర్మన్ నోటి రమణారెడ్డి, ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్, తహసీల్దారు పి.కృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు చిత్తలూరు పోలయ్య, ఎంపీపీ పలుగోటి పెంచలమ్మ, మండల పార్టీ అధ్యక్షులు జనార్ధన్‌రాజు, వైస్ ఎంపీపీ భాస్కర్‌రావు, పార్టీ సీనియర్ నాయకులు శేషయ్యానాయుడు, సొసైటీ అధ్యక్షులు కరణం శ్రీనివాసులునాయుడు, గిద్దలూరు గ్రామ సర్పంచు, మండల స్థాయి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ర్యాంకర్లకు అభినందన



**నెల్లూరు,నవంబరు18 ప్రభాతవార్త-విద్య** విక్రమసింహపురి యూనివర్శిటీ విడుదల చేసిన డగ్రీ మూడవ సెమిష్టర్ ఫలితాల్లో నగరంలోని స్థానిక రావూస్‌డిగ్రీ కళాశాల విద్యార్థులు అన్నీ విభాగాల్లో ఉత్తమ మార్కులు సాదించి సత్తా చాటారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానికకళాశాలలో ర్యాంకులు సాదించిన విద్యార్థులకు అభినంద కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో రావూస్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వై.కోటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బిఎస్సీ, బిసిఎ, బిఎస్సీఎల్ఎస్, బిబిఏ, బికాం, అన్నీ విభాగాల్లో తమ విద్యార్థులు ప్రథమర్యాంకులు సాదించటం గర్వకారణమన్నారు. తమ విద్యాసంస్థల్లో విద్యార్థులకు విద్యతోపాటూ క్రీడలు, సాంస్కృతిక, సేవా అన్నీ కార్యక్రమాల్లో శిక్షణ ఇస్తున్నామన్నారు. విద్యార్థులు ఉద్యోగులుగా మారలన్నదే తమ అభిమతమని ఇందుకోసం అనేక కంపెనీలతో మాట్లాడి ప్రాంగణ ఎంపికలను నిర్వహించటం జరుగుతుందన్నారు. అనంతరం ర్యాంకర్లకు పుష్పగుచ్చాలుఅందించి అభినందించారు. డైరెక్టర్ వై.శివసంకేత్, సిఈఓ శివారెడ్డి, డీన్ సుందర్, షరీఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కన్యకా పరమేశ్వరి ఆలయంలో కార్తీక వన భోజనాలు



**కావలి, నవంబరు 18 ప్రభాతవార్త** కావలిపట్టణం కన్యకా పర మేశ్వరి వీధిలో వేం చేసి వున్న శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మ వారిఆలయంలో మహిళలఆధ్వర్యంలో శుక్రవారం కార్తీకవన భోజనాలు, ప్రత్యేక పూజలు ఎంతో ఘ నంగాజరిగాయి. ఆలయ కమిటీ నిర్వా హకులు భక్తులకు సౌ కర్యాలు కల్పించారు. ఈ కార్తీక వన భోజనాలు, ప్రత్యేక పూజలలో మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పాల్గొన్నారు.ఆలయ కమిటీ శాశ్విత గౌరవాధ్యక్షులు కందుకూరి వెంకట సత్యనారాయణ, కార్యదర్శి చీదెళ్ళ రామచంద్రరావు, రాజా రమణయ్య, బొగవరపు సత్య, తదితరులు భక్తులకు సౌకర్యాలు కల్పించారు.

వార్త
రిపోర్టర్స్ కావలెను
తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు నగరంలో... సంతపేట, దర్గామిట్ట, బారకాసు, కొండాపురం, మండలాలకు విలేకర్లు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
వార్త కార్యాలయం, ఎ.కె.నగర్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, నెల్లూరు.
ఫోన్: 7675867756, 9347112031